


# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 19 మార్చి 2026

4 పేజీలు





### రెండు రోజుల పాటు తిరుమల, తిరుపతి

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన




- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి
- లోపాలకు తావివ్వరాదు: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి: ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి, మార్చి 18, మనం న్యూస్: ఈ నెల 20,21 వ తేదీలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం సమేతంగా తిరుపతి, తిరుమలకు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాఎస్. వెంకటేశ్వర్. పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి-ూూ లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి, తిరుమల పర్యటన సందర్భంగా ఎలాంటి చిన్న పొరపాట్లు కు తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 20 న శుక్రవారం అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు హెలికాప్టర్ ద్వారా ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకొని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహం చేరుకుంటారని తెలిపారు. శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని అనంతరం తిరుమల నుండి బయలుదేరి అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు హెలికాప్టర్ ద్వారా ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక డాక్టర్లు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ఏర్పాట్లు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు, ఫైర్ సేఫ్టీ,శానిటేషన్, కాన్వాయ్ వాహనాలు తదితరాల ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ.. హెలిప్యాడ్ వద్ద పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, హెలిప్యాడ్ నుంచి తిరుమల అతిథి గృహము నకు వెళ్ళు వరకు విధులను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ,ఎస్పీ సుబ్బరాయుడు, సంబంధిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించు ప్రదేశాలు,పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవిమనోహార్చారి, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, , జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డి టి సి మురళీమోహన్, ఆర్ అండ్ బి, ఎస్. ఈ రాజా నాయక్, డి ఎస్ ఓ రాజు, డి పి ఓ, సుశీలా దేవి, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సంబంధిత అధికారులు,తహాశీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల లగేజీ భద్రతకు టీటీడీ భరోసా

- తిరుమలలో విస్తృతంగా అందుబాటులో లగేజ్ డిపాజిట్ - డెలివరీ కేంద్రాలు
- 80 కౌంటర్లు - 394 మంది సిబ్బంది - మూడు షిఫ్టుల్లో నిరంతర సేవలు




తిరుమల, మార్చి 18,మనం న్యూస్:శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ విస్తృత స్థాయిలో లగేజీ డిపాజిట్ మరియు డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తోంది.భక్తులు దర్శనం, సేవలు, కాలినడక యాత్ర సమయంలో తమతో తీసుకువచ్చే లగేజీ, బ్యాగులు, సెల్ ఫోన్లను భద్రంగా ఉ ంచుకునేందుకు తిరుమలలో మరియు కాలినడక మార్గాల్లో కలిపి మొత్తం 80 కౌంటర్లు ఏర్పాటు చేసి 394 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో నిరంతరంగా సేవలందిస్తున్నారు.కాలినడక భక్తులకు ప్రత్యేక డిపాజిట్ సౌకర్యంఅలిపిరి మరియు శ్రీవారి మెట్టు కాలినడక మార్గాల ద్వారా తిరుమలకు చేరుకునే భక్తుల కోసం ప్రత్యేక డిపాజిట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.అలిపిరి కాలినడక మార్గం లగేజీ కేంద్రం వివరాలు– 7 కౌంటర్లు.– 46 మంది సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 15 మంది).– 10,194 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం.శ్రీవారి మెట్టు లగేజీ కేంద్ర వివరాలు– 2 కౌంటర్లు.– 10 మంది సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 5 మంది).– 3,025 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం.ఈ కేంద్రాల్లో లగేజీ డిపాజిట్ చేసిన భక్తులు తిరుమలలోని డెలివరీ కేంద్రాల్లో సులభంగా తిరిగి పొందే సౌకర్యాన్ని టీటీడీ కల్పించింది.తిరుమలలో ప్రధాన డిపాజిట్ కేంద్రాలుతిరుమలలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల కోసం లగేజీ మరియు సెల్ ఫోన్ డిపాజిట్ సౌకర్యం అందుబాటులో ఉంది.– ఫ్రీ హాల్ -- 10 కౌంటర్లు, 36 సిబ్బంది (17,291 సెల్ ఫోన్లు, 7,793 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).– వైకుంఠం క్యూకాంప్లెక్స్-- 2 కౌంటర్లు, 6 సిబ్బంది (4,270 సెల్ ఫోన్లు).– నారాయణగిరి షెడ్ -- 8 కౌంటర్లు, 30 సిబ్బంది (11,941 సెల్ ఫోన్లు, 6,749 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).– డీడీ హాల్ -- 3 కౌంటర్లు, 20 సిబ్బంది (2,526 సెల్ ఫోన్లు, 324 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).– రూ.300 హాల్ -- 5 కౌంటర్లు, 27 సిబ్బంది (6,338 సెల్ ఫోన్లు, 1,600 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).– వైకుంఠం క్యూకాంప్లెక్స్ అప్ స్కానింగ్ (కంపార్ట్‌మెంట్–03) -- 2 కౌంటర్లు, 15 సిబ్బంది.కల్యాణకట్ట సమీపంలో ప్రత్యేక డిపాజిట్ -- డెలివరీ కేంద్రాలుతలనీలాలు సమర్పించే భక్తుల సౌకర్యార్థం కల్యాణకట్ట సమీపంలో కూడా ప్రత్యేక కేంద్రాలను టీటీడీ ఏర్పాటు చేయడం జరిగింది.ఖఖజ 1, 2, 3 -- 3 కౌంటర్లు, 18 సిబ్బంది (షిఫ్ట్–06) (688 సెల్ ఫోన్లు, 820 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).సుపథం కౌంటర్ -- 1 కౌంటర్, 6 సిబ్బంది (షిఫ్ట్–02) (1,286 సెల్ ఫోన్లు, 245 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం).సీనియర్ సిటిజన్ / దివ్యాంగులు (గాఎజ) -- 1 కౌంటర్, 2 సిబ్బంది (265 సెల్ ఫోన్లు, 75 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం)వాక్యూసి–1 మెయిన్ గేట్ (శ్రీవాణి ట్రస్ట్) -- 1 కౌంటర్, 6 సిబ్బంది (షిఫ్ట్–02)తిరుమలలో లగేజీ డెలివరీ కేంద్రాలుడిపాజిట్ చేసిన లగేజీని తిరిగి పొందేందుకు కింది డెలివరీ కేంద్రాలు పనిచేస్తున్నాయి:అలిపిరి ఫుట్‌పాత్ డెలివరీ (జీఎన్సీ వద్ద) -- 5 కౌంటర్లు, 53 సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 18 మంది), 9,345 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం.శ్రీవారి మెట్టు డెలివరీ (టీబీసీ వద్ద) -- 2 కౌంటర్లు, 24 సిబ్బంది (ప్రతి షిఫ్ట్‌లో 8 మంది), 2,482 లగేజీ డిపాజిట్ల సామర్థ్యం.

## పాడి పశుగణాభివృద్ధి కి ప్రభుత్వ విశేషంగా కృషి చేస్తున్నది

- మేకల తిరుమల్ రెడ్డి



రామచంద్రాపురం : రాష్ట్రంలో పాడి, పశుగణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ మేకల తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్త వేప కుప్పం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ద్వారా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ఆధ్వర్యంలో రైతుల అభివృద్ధికి త్వరలో మినీ గో కులాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మినరల్ మిక్చర్, మల్టీ విటమిన్ సిరప్లు ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. లేగదూడల ప్రదర్శనలు మొదటి బహుమతి రేవతి, రెండవ బహుమతి పాపిరెడ్డి, మూడవ బహుమతి సుబ్రహ్మణ్యం రెడ్డిలకు పాల క్యారియర్లు, మినరల్ మిక్చారు, మల్టీ విటమిన్ సిరపులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆవుల ప్రసాద్, వెటర్నరీ డాక్టర్లు భువనేశ్వరి, జయ కృష్ణ,కిరణ్, టిడిపి నాయకులు చిన్న స్వామి రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, పంతల వెంకటేష్ రాయల్, జోహార్, తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సాధికారత రాష్ట్రవ్యాప్త ఉచిత బస్సు ప్రయాణా ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి.




పీలేరు మార్చి 18 మనం న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల సాధికారత రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభోత్సవంలో భాగంగా బుధవారంకార్యక్రమాన్ని పీలేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శాసనసభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డి దివ్యాంగులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తరుణంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాల ప్రవేశ పెడుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులు అందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని అన్నారు అలాగే నేడు ఆ పథకాన్ని ప్రారంభించి వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. అనంతరం దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. దివ్యాంగుల అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, నాయకులు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కలప రవి గోళ్ళ కిశోర్ నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, అతిక సఫివుల్లా, పోలిశెట్టి సురేంద్ర, దివ్యాంగులు రామ్మోహన్ రెడ్డి, రమణ రెడ్డప్ప, అమర్నాథ్ రెడ్డి అధికారులు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ఎండి రోషన్, తహసిల్దార్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టులకు రూ.70 లక్షలు విరాళం

తిరుపతి, మార్చి 18,మనం న్యూస్ :టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.70 లక్షలు విరాళంగా అందింది. నెల్లూరు జిల్లాకు చెందిన శంకర్ ఎంటర్ ప్రైజెస్ అధినేత జయశేఖర్ రూ.10 లక్షలు, చిత్తూరుకు చెందిన బాలాజీ ప్యాకింగ్ ఇండస్ట్రీస్ రమేష్‌బాబు రూ.10 లక్షలు, వినాయక ఫౌల్ట్రీఫాం అధినేత రాధ శ్రీనివాసులు రూ.10 లక్షలు, చిత్తూరు జిల్లా కొటార్లపల్లికి చెందిన మంజునాథ్ రూ.10 లక్షలు, శ్రీవారి ఫౌల్ట్రీఫాం అధినేత హేమాద్రి రూ.10 లక్షలు, ఫౌల్ట్రీఫాం అధినేత రవికుమార్ రూ.10 లక్షలు, పలమనేరుకు చెందిన ఎస్ ఆర్ ఎస్ ఎంటర్ ప్రైజస్ అధినేత శ్రీ పురుషోత్తం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు విరాళం డిడిలను తిరుపతిలోని ఈవో బంగ్లాలలో టీటీడీ ఈవో ఎం.రవిచంద్రకు అందజేశారు.




## ఉగాది సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయం పుష్పాలంకరణతో ముస్తాబు

శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆలయాన్ని పుష్పాలంకరణలతో అద్భుతంగా ముస్తాబు చేశారు. రంగురంగుల పూలతో దేవాలయ ప్రాంగణం అందంగా తీర్చిదిద్దడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.పండుగను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉగాది రోజు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తిలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు



శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్):పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజ్ ఎదురుగా ఉన్న ఈదులగుంట షాది మహల్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ పాల్గొని ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటిసి కృష్ణమూర్తి



గుడిపల్లి మార్చి 18 మనం న్యూస్ తెలుగువారి సాంప్రదాయ నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలను తెలిపిన గుడిపల్లి మండలం జడ్పీటిసి కృష్ణమూర్తి పరాభవ నామ సంవత్సరాదిగా ఉగాది అరుదెంచుచున్నదని ఈ ఉగాది అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని షడ్రుషులైన తీపి చేదు వగరు పులుపు కారం లాంటి రుచులతో జీవితం నిండాలని ఆకాంక్షించారు. ఉగాది నాడు పంచాంగ శ్రవణం ద్వారా రాబోయే సంవత్సరములో రాశి ఫలాలు వర్షాభావ పరిస్థితులు గ్రహ స్థితులు రాజకీయ పరిణామాలపై జ్యోతిష్యులు వివరించు శ్రవణం అందరి జీవితాల్లో ఆనందం నింపాలని అభిలషించారు. పకృతి వసంత రుతువు రాకతో లేత చివుళ్ళను సంతరించుకొని కోకిల కూహు కుహు రాగాలతో నూతన ఉత్తేజానికి స్వాగతం పలుకుతుంది. ఉగాది పండుగ సకల ప్రాణకోటికి నూతన శక్తిని ఆశలను కొత్త చిగురు లాంటి ఆనందాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## డోలు విద్వాంసులు రావిపాటి సత్యనారాయణకు ఉగాది పురస్కారం



తిరుపతి,మార్చి 18,మనం న్యూస్: ప్రముఖ డోలు విద్వాంసులు, తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత మరియు నృత్య కళాశాల లెక్చరర్ డాక్టర్ రావిపాటి సత్యనారాయణ దూరదర్శన్ మరియు ఆల్ ఇండియా రేడియో టాప్ గ్రేడ్ ఆర్టిస్ట్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. నాలుగు దశాబ్దాలుగా డోలు వాయిద్యంలో విశేష సేవలందిస్తున్న ఆయన, కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులుగా గుర్తింపు పొందారు. తిరుమల శ్రీవారి సేవలో 32 ఏళ్లుగా పాల్గొంటూ, దేశవిదేశాల్లో అనేక కచేరీల ద్వారా తెలుగు కళా వైభవాన్ని చాటారు. ఇప్పటికే 'ఆంధ్ర రత్న', గౌరవ డాక్టరేట్ వంటి పురస్కారాలు అందుకున్న ఆయనను ఈ ఏడాది ఉగాది పురస్కారం వరించడం పట్ల సంగీత లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. తనను ఈ గౌరవానికి ఎంపిక చేసినందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు

## సంక్షేమం నుంచి సంపద సృష్టించే పార్టీ తెలుగుదేశం

- అన్నదాత సుఖీభవ పథకంపై విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం
- టిడిపి నాయకుడు గుంటూరు మురళి:!





పూతలపట్టు మార్చి 18 మనం న్యూస్:సంక్షేమం నుంచి సంపద సృష్టించడంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు వరసలో ఉంటారని పూతలపట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి అభిప్రాయపడ్డారు బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు పంచాయతీ అమ్మేపల్లి కొత్తూరు నందు వ్యవసాయ అధికారిని మధురవాణి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారు రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు మురళిఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల కోసం ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై రైతులకు క్షుణ్ణంగా వివరించారు తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమాన్ని సంపద సృష్టించే వ్యవస్థను కూడా బలోపేతం చేస్తారని అన్నారు రైతులకు నేరుగా మద్దతు ధర ఇవ్వడమే కాకుండా రైతు స్వయం సమృద్ధిగా ఎదిగే వేదికను సృష్టించాలని ఆయన అన్నారు రైతులు ఆదాయం పెంచుకోవడంలో ప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలియజేశారు అనంతరం వ్యవసాయ అధికారిని మధురవాణి మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటల సాగులో కొత్త సాంకేతికలపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు రైతు సంక్షేమం వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన వివిధ పథకాలపై ముద్రించిన పాంప్లెట్లను తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి వ్యవసాయ అధికారిని మధురవాణి ఇంటింటికి వెళ్లి కరపత్రాలుపంపిణీ చేశారు వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులు వాతావరణ మార్పులు పంటల యొక్క సాంకేతికల వినియోగంపై రైతులకు సూచించారు రైతులకు అందుబాటులో ఉన్న సబ్బి నేల పంటల ఉత్పాదికచర్యలో ఆధునిక విధానం సాగుపై అధికారులు రైతులకు వివరించారు ప్రకృతి వ్యవసాయం బింద సేద్యం పశుగ్రాసం సాగు సేంద్రియ వ్యర్థాల పెంపు రక్షణ వాటి అంశాలపై రైతులకు తెలియజేశారు మండలంలోనే రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయం ఉద్యానవన పశుసంవర్ధక శాఖ మార్కెటింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు మండలంలో అన్ని పంచాయతీలలో రైతులతో మాట్లాడుతూ పాంప్లెట్లు ఇంటింటికి వెళ్లి రైతులకు ఇవ్వడం జరిగింది

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:!

- ఉమ్మడిజిల్లా జనసేన కార్యదర్శి శివయ్య



పూతలపట్టు మార్చి 18 మనం న్యూస్:జనసేన పార్టీ చేపడుతున్న ఉద్యమి సభ్యత నమోదు కార్యక్రమాన్ని జనసైనికులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చిత్తూరు జిల్లా ఏపీ కార్యదర్శి శివయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియ మార్చి 24వ తేదీ వరకు జనసేన పార్టీ అధిష్టానం పొడిగించినట్లు ఆయన తెలియజేశారు సభ్యత్వం తీసుకునవారికి 5లక్ష రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు ఉద్యమ సభ్యత్వం తీసుకోవడానికి కావలసిన ఆధార్ కార్డు స్కాన్ కార్డు ఫోటో నామిని ఆధార్ కార్డు నెంబరు మొబైల్ నెంబరు అవసరమన్నారు సభ్యత్వ నమోదు రెన్యువల్ చేసుకోవడానికి నాలుగు వంద రూపాయలు చెల్లించాలన్నారు జనసేన పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ రాబోయే రోజుల్లో దేశంలోని బలమైన రాజకీయ పార్టీల జాబితాలో చోటు సంపాదిస్తుందన్నారు ఈ సభ్యత కార్యక్రమాన్ని ప్రజల తీసుకెళ్లి బాధ్యత ప్రతి జన సైనికులకు ఉందని ఆయన సూచించారు పార్టీ పరమావధిగా పార్టీ కోసం ప్రతి జన సైనికుడు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు

## డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా విజయవంతం




పుత్తూరు మార్చి 9 మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. కళాశాల జవహర్ నాలెడ్జి సెంటర్ (జైకేసి) ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మెగా జాబ్ మేళాలో 10 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.. ఈ మెగా జాబ్ మేళాకు సుమారు 150 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరుకాగా వీరిలో 113 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.. కంపెనీ ప్రతినిధులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్ లను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు, ఉద్యోగాలలో మార్పు కోరుకునే వారికి జాబ్ మేళా చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.. జాబ్ మేళా హాజరయ్యే వారికి అవసరమైన స్కిల్స్ (నైపుణ్యాల) మీద అవగాహన కలుగుతుందని తెలిపారు.. డిగ్రీ చదివే విద్యార్థులు కూడా తరగతి పుస్తకాలతో పాటు అవసరమైనటువంటి స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవాలని వివిధ కంపెనీల ప్రతినిధులు తెలిపారు...ఈ జాబ్ మేళాలో పుత్తూరు డిగ్రీ కళాశాల విద్యార్థులు 89 మంది, కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి 24 మంది మొత్తం 113 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జె కే సి కన్వీనర్ డాక్టర్ కే. శ్రీదేవి, ప్లేస్మెంట్ ఆఫీసర్ వి.బాబురావు, జెకేసి మెంటర్ కిషోర్ మరియు డాక్టర్ పి సుజన, పిడి సూర్య బాబు, డాక్టర్ శ్యామ్ సన్ రాజు, డాక్టర్ పి. హరిబాబు, డాక్టర్ సుజల స్వప్న స్మిత, డాక్టర్ సి. ఎన్.లత,డాక్టర్ రఘురాం తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

### న్యాయవాదుల సంఘానికి ముగ్గురు ఏకగ్రీవ ఎన్నిక
## ఎన్నికైన మహిళా న్యాయవాదులకు ఘన సన్మానం



రాయచోటి మనం న్యూస్ మార్చి 18: రాయచోటి న్యాయవాదుల సంఘంలో తొలిసారిగా అడుగుపెట్టిన మహిళలు 2026- 27 సంవత్సరానికి గారు రాయచోటి బార్ అసోసియేషన్ కు ముగ్గురు మహిళా న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి రెడ్డయ్య తెలియజేశారు. శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ప్యానెల్ లో ఉపాధ్యక్షురాలుగా ఎస్.లక్ష్మీదేవి ట్రెజరర్ గా షేక్ .ఖుష్నుమ, లైబ్రరీ సెక్రటరీగా షేక్. మహబూబ్ జాన్ 16న నామినేషన్లు వేయగా వీరికి పోటీగా ఎవరు ముందుకు రాకపోవడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం మధ్యాహ్నం ఎన్నికల అధికారి పి.రెడ్డయ్య ప్రకటించారు.న్యాయవ్యవస్థలో మహిళల ప్రాధాన్యం పెరగాలి నాయకత్వ స్థానంలో మొట్టమొదటిసారిగా రాయచోటి బార్ అసోసియేషన్ లో ముగ్గురు మహిళలు అడుగుపెట్టడం అభినందనీయమని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ రెడ్డి మాజీ అధ్యక్షులు కే నాగిరెడ్డి అన్నారు. అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఏకగ్రీవంగా ఎన్నికైన ముగ్గురు మహిళలకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మహిళల్లో పట్టుదల పనిలో అంకితభావం అధికంగా ఉంటుందని సుప్రీంకోర్టు గుర్తించడం గుర్తించడం జరిగిందని అందుకే దేశంలో లోని అన్ని న్యాయవాద సంఘాలలోనూ మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించిందని అన్నారు . శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి ప్యానెల్ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన ముగ్గురు మహిళా న్యాయవాదులు ఎస్ లక్ష్మీదేవి, ఖుష్నుమా, మహబూబ్ జాన్ సీనియర్ న్యాయవాదులైన కే నాగిరెడ్డి ఎన్. ప్రభాకర్ రెడ్డి లకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ధనుంజయ్ కుమార్ ఎస్. ప్రభాకర్ రెడ్డి కే రాజ్ కుమార్ రాజు టీ ఈశ్వర్ ఎం ఖాదర్బాషా రామాంజనేయులు హు మయున్ భాష ఎం రవిశంకర్ నిరంజన్ డి నాగమణి వరలక్ష్మి శివకుమార్ ఇలియాస్ భాష భరత్ రెడ్డి రామచంద్రయ్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య సాహిత్యంలో తెలుగు వివాహ సంప్రదాయాల వెలుగు

- డా.ఉషారాణి



తిరుపతి, మార్చి 18,మనం న్యూస్:అన్నమయ్య కీర్తనల్లో తెలుగు వివాహ సంప్రదాయాలు, ఆచారాలు సజీవంగా ప్రతిబింబించినట్లు, భక్తి, సాంస్కృతిక విలువలను సమన్వయంతో తెలియజేస్తాయని చిత్తూరు ప్రభుత్వ కళాశాల తెలుగుశాఖాధ్యక్షులు డా. ఉషారాణి పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 523వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన డా.ఉషారాణి "అన్నమయ్య -- కళ్యాణ సంకీర్తనలు" అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య కాలంలోని సామాజిక పరిస్థితులు, సంప్రదాయాలను ఆయన కళ్యాణ కీర్తనల్లో ప్రతిబింబించారని తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ అలమేలు మంగల అమ్మవారి దివ్య కల్యాణాన్ని వర్ణించే ఈ పెళ్లి పాటలు తెలుగు వివాహాలలో ప్రధానంగా వినిపిస్తూ, ఆచార వ్యవహారాలు మరియు భక్తి భావాలను సమన్వయంగా ప్రతిబింబిస్తాయని చెప్పారు. మంగళహారతులు, తలంబ్రాల పాటలు, నలుగు పాటలు వంటి వివాహ సంప్రదాయాలు అన్నమయ్య సంకీర్తనల్లో విశిష్ట స్థానం పొందినట్లు ఆమె వివరించారు.టీటీడీ ప్రచురణల విభాగం ఉప సంపాదకులు డా॥ నరసింహాచార్య "అన్నమయ్య – నరసింహ కీర్తనలు" అనే అంశంపై , హంపిలో 1400వ సంవత్సరానికి శ్రీ నారసింహ ఆలయం ఉన్నట్లు, అన్నమయ్య ఆరు కీర్తనలలో శ్రీ నారసింహస్వామిని కీర్తించినట్లు వివరించారు. అన్నమయ్య హంపిలోని వివిధ ఆలయాలను దర్శించి నాటి వైభవాన్ని, సామాజిక జీవనాన్ని కూడా అద్భుతంగా వర్ణించారని ఆయన తెలిపారు. అన్నమయ్య దర్శించిన క్షేత్రాలు, ప్రాంతాలను సంకీర్తనల్లో పొందుపరచడం వల్ల ఆనాటి చరిత్రను తెలియజేశారని తెలిపారు. అప్పటి వరకు ఉన్న పద్య, గద్యం కాకుండా పద కవితలతో జన బాహుళ్యంలోకి భక్తి తత్వాన్ని తీసుకు వెళ్ళినట్లు తెలిపారు.

తిరుపతికి చెందిన విశ్రాంతాచార్యులు డా.వెంకటరమణారెడ్డి " అన్నమయ్య – తాత్వికత " అనే అంశంపై ఉపన్యసిస్తూ, వైరాగ్యం, విరక్తి, కోర్కెలు లేక పోవడం వంటి వాటిని ప్రభోదిస్తూ, ప్రజలను ఆధ్యాత్మికత, మోక్ష మార్గంలో నడేపేందుకు అన్నమయ్య సంకీర్తనను రచించిట్లు తెలిపారు. వేదాంతాన్ని భక్తి అనే రసగుళిక ద్వారా సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుదు అన్నమయ్య అన్నారు. నామ సంకీర్తన, నామ జపంతో జాతి, కుల, మతాలకతీతంగా భగవంతుని చేరవచ్చని తెలిపారు. శ్రీవారిని సంకీర్తన ద్వారా సామాన్యులకు చేరువ చేసేందుకు అన్నమయ్య కృషి చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డా.మేడసాని మోహన్, సంచాలకులు శ్రీమతి లత, ఇతర అధికారులు, పుర ప్రజలు పాల్గొన్నారు.అన్నమాచార్య కళామందిరంలో :తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6 గంటలకు విజయవాడకు చెందిన శ్రీ కోదండరామయ్య బృందం, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీరఘునాథ్ బృందం భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మహతి కళాక్షేత్రంలో :మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి బుల్లెమ్మ బృందం, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి శ్రీదేవి బృందం సంగీత సభ జరుగనుంది.....

### దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను
## అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు.

- ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఏ రాజేంద్రన్
- దివ్యాంగులకు పింఛను కింద నెలకు రూ.6 వేలు ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం
- చూడ చైర్మన్ కటారి హేమలత






(చిత్తూరు, మార్చి 18 మనం న్యూస్):దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు అనిఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఏ రాజేంద్రన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక చిత్తూరుఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో "దివ్యాంగ శక్తి" (దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) కార్యక్రమాన్ని ప్రారంభించే కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ఏ. రాజేంద్రన్, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, చుడా ఎఘ్మఅతీ-ఋఅ కటారి హేమలత, డిపో మేనేజర్ రూప శ్రీ, డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలోదివ్యాంగ శక్తి'. కార్యక్రమం అమలుచేయుచున్నామని తెలిపారుజిల్లాలో 33,848 మందికి ఈ ప్రయోజనం కలగనుంది. స్త్రీశక్తి లాగే.. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ (ఐదు రకాల బస్సులు) లలో దివ్యాంగులకూ ఉచిత ప్రయాణం ఉంటుంది. 40 శాతం అంత కన్నా ఎక్కువ అంగవైకల్యం ఉన్నవారు దివ్యాంగ శక్తి పథకానికి అర్హులు. వీరంతా ఇప్పటి వరకు 50 శాతం ఛార్జీతో ప్రయాణిస్తున్నారు. ఇకపై జీరో ఫేర్ టికెట్ ఇస్తారు. దివ్యాంగ శక్తి పథకం వర్తించని నాన్స్టాప్, ఇంటర్ స్టేట్, అల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఇప్పుడున్నట్లు గానే 50 శాతం రాయితీతో ప్రయాణించొచ్చు తెలిపారు

అనంతరం చూడ చైర్మన్ మాట్లాడుతూఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుమొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహించుచున్నాడని తెలిపారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని సంక్షేమ పథకాల అమలు చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేయుచున్నాడని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే అని తెలిపారుఎక్కువ సమస్యలు ఎదుర్కొనే దివ్యాంగులకు అండగా నిలబడాలనే కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పేర్కొన్నారురాష్ట్రంలో మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి పై పథకం అమలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలోసునిల్ కుయార్ చౌదరి, టీడీపీ ప్రధాన కార్యదర్శి, జాన్సి వెంకటేశ్వర యా ూవీజ చైర్మన్, మురళి, దివ్యాంగుల స్టేట్ వైస్ ప్రసిడెంట్

## మదనపల్లిలో జిల్లా పోలీస్ కార్యాలయం ఘనంగా ప్రారంభం.

- శాంతిభద్రతల పరిరక్షణలో మరో కీలక అడుగు.
- ఎమ్మెల్యే షాజహాన్ బాషా, డీఐజీ కోయ ప్రవీణ్, కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి చేతుల మీదుగా ప్రారంభమైన జిల్లా పోలీస్ కార్యాలయం.
- ఇంక 'పోలీస్ పాలన, గ్రీవెన్స్ వేదిక మదనపల్లి నుంచే.




మదనపల్లె, మార్చి 18,మనం న్యూస్. అన్నమయ్య జిల్లా పరిపాలనలో బుధవారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రజలకు రక్షణను, పారదర్శక సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మదనపల్లిలోని బెంగళూరు రోడ్డు, రేస్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని (ఎస్పీ ఆఫీస్) బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. మదనపల్లి ఎమ్మెల్యే ఎం. షాజహాన్ బాషా, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఐపీఎస్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మరియు జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యాలయ ప్రవేశం చేశారు.. వేద పండితుల ఆశీర్వచనాలు మంగళ వాయిద్యాల నడుమ, సాయుధ పోలీసు దళం (ఏఆర్) గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అధికారులు కార్యాలయంలోని వివిధ విభాగాలను, రికార్డు గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.మదనపల్లి ఎమ్మెల్యే ఎం. షాజహాన్ బాషా మాట్లాడుతూ..ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పాలనను ప్రజల చెంతకు చేర్చడంలో భాగంగానే ఈ కార్యాలయ నిర్మాణం జరిగింది. మదనపల్లి కేంద్రంగా ఎస్పీ కార్యాలయం పని చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. ప్రభుత్వ సహాయ సహకారాలతో పోలీసు శాఖకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు.కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, మాట్లాడుతూ

అన్నమయ్య జిల్లా పోలీసు శాఖకు ఇది ఒక మైలురాయి లాంటిదన్నారు. అత్యాధునిక సాంకేతికత మెరుగైన వసతులతో ఈ కార్యాలయాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. టెక్నాలజీని వాడుకుంటూ నేర నియంత్రణలోనూ ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో అన్నమయ్య జిల్లా పోలీస్ ముందంజలో ఉండాలని ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా ప్రతి అధికారి అంకితభావంతో పని చేయాలని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ వికేంద్రీకరణ వల్ల సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభతరం అవుతాయి జిల్లా కలెక్టరేట్ , ఎస్పీ కార్యాలయం సమన్వయంతో పని చేస్తూ జిల్లా అభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాయి. కొత్త కార్యాలయం అందుబాటులోకి రావడం పట్ల జిల్లా యంత్రాంగం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నాను. మదనపల్లె కేంద్రంగా జిల్లా అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమైన పోలీస్ సేవలు అందిస్తారని తెలిపారు.



## పుత్తూరు ఎన్జీవో కాలనీ మసీదు వద్ద రంజాన్ పండుగ

పుత్తూరు మార్చి 18మనం న్యూస్:పుత్తూరు మున్సిపాలిటీ ఎన్జీవో కాలనీ ఈద్గా మసీదు వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనలు జరుపుకోవడానికి అణువుగా మసీదు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి మౌలిక వసతులను కల్పించవలసినదిగా పుత్తూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ నాగేశ్వరరావు గారిని కలిసి వినతిపత్రం అందజేసిన పుత్తూరు మసీదు మస్జిద్ ఏ ముఖద్దస్ ముతవల్లి మహమ్మద్ గౌస్ , రఫీ వా. హమీద్ భాష నగరి నియోజకవర్గం టిడిపి తెలుగు యువత ఆర్గనైజ్ సెక్రెటరీ చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే. షబ్బర్ , రఫీ ఖలీల్ భాష,యూనిస్ పజులు. రియాజ్ హమీద్ జైలు సమీర్ జమీర్.ముస్లిం సోదరులు మరియు టిడిపి నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## వైసీపీ సీనియర్ మహిళా కార్యకర్త కుమారమ్మ కు ఘన నివాళి

▪ మృత దేహానికి నివాళులర్పించిన..మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి.



ఎస్ ఆర్ పురం మర్చి 18 మనం న్యూస్...మండలం లోని బుధవారం వెంకటాపురం గ్రామానికి చెందిన వైయస్సార్సీపి మహిళ సీనియర్ కార్యకర్త కుమారమ్మ మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకొని స్వగృహానికి చేరుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మహిళ కార్యకర్త కోల్పోవడం పార్టీలో తీరని లోటు అని అన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఆయనతోపాటు మండల అధ్యక్షులు మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, స్థానిక సర్పంచ్ విజయ ఏకాంబరం, ఎంపీటీసీ సభ్యులు ఏసమ్మ గోవిందయ్య, రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, నియోజకవర్గం సాంస్కృతిక విభాగం అధ్య క్షులు మణి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్, నియోజకవర్గం వికలాం గుల విభాగం అధ్యక్షులు రమేష్, ఉడుములకుర్తి సర్పంచ్ చిట్టి మహేష్, పిల్లారి కుప్ప ం సర్పంచ్ లోకయ్య,ఎగువ కమ్మ కండ్రిగ సర్పంచ్ బాబు, జయం పురం సర్పంచ్ మల్లికమ్మ అమృత రాజ్,నాయకులు జయ, గిరి, పేతురు తదితరులు పాల్గొన్నారు...

## దివ్యాంగ శక్తి" పథకంను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి మనం న్యూస్ మార్చి 18: దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం ఆత్మగౌరవ జీవనానికి బలమైన అడుగు సంక్షేమానికి సరికొత్త రూపం ప్రతి దివ్యాంగుడికి స్వేచ్ఛగా ప్రయాణించే హక్కు బుధవారం రోజు మధ్యాహ్నం ఆర్టీసీ బస్టాండ్ నందు జరిగిన సమాన అవకాశాలతో ముందుకు సాగే సమాజం నిర్మాణం "దివ్యాంగ శక్తి" నమ్మకానికి, స్వావలంబనకు, గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు...ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నందలి దివ్యాంగ సోదర,సోదరీమణులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు,సంబంధిత అధికారులు,బూత్,యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ,గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నారా సోదరులకు రుద్రాక్షమాలను బహుకరించిన ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు



శ్రీకాళహస్తి, మార్చి18,మనంన్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ శాసనసభ్యులు దివంగత నేత నారా రామ్మూర్తి నాయుడు 74 వ జన్మదినం వేడుకలు సందర్భంగా నారావారిపల్లెలో నారా రామ్మూర్తి నాయుడు సతీమణి నారా ఇందిరా మరియు కుమారులు నారా గిరీష్ ,నారా రోహిత్ మరియు బంధుమిత్రుల మధ్య పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు పాల్గొని శ్రీకాళహస్తి లోని హోటల్ ఎంజీఎం గ్రాండ్ లో ఉన్న తోటలో రుద్రాక్ష పండ్ల నుంచి వచ్చిన 36 రుద్రాక్షలతో తయారు అయిన రుద్రాక్ష మాలను నారా గిరీష్ ,నారా రోహిత్ ,నారా ఇందిరా గార్లకు బహుకరించారు. తదనంతరం నారా రామమూర్తి నాయుడు శృతి వనంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలో పాల్గొని కేకును కట్ చేసి నారా రామమూర్తి నాయుడుతో ఉన్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సమీప బంధువులు మరియు నారా కుటుంబ అభిమానులు, ప్రజాప్రతినిధులు, శాప్ చైర్మన్ రవి నాయుడు మరియు యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శాసనసభ్యులు పాల్గొన్నారు.

## "రైతన్నా మీకోసం ఇంటింటికి" కార్యక్రమం



పీఎం కిసాన్ యోజన అన్నదాత సుఖీభవ "రైతన్నా మీకోసం ఇంటింటికి" కార్యక్రమంలో భాగంగా బుధవారం గుడిపాల మండలం బొమ్మసముద్రం గ్రామంలో తెదేపా నాయకులు పర్యటించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు ధనసింగ్, గ్రామ పంచాయతీ అధ్యక్షుడు వాసు రెడ్డి, బూత్ కన్వీనర్ డానియల్, కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్, గ్రామ పంచాయతీ ప్రధాన కార్యదర్శి శరణ్య గ్రామంలో ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ నిధులు అందిందా అని ఆరా తీశారు.



## దివ్యాంగశక్తి పథకం శ్రీకాళహస్తిలో ప్రారంభం

▪ బొజ్జల బృందమ్మ చేతుల మీదుగా ఆవిష్కరణ

శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 'దివ్యాంగశక్తి' పథకాన్ని శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి కలిసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రత్యేక ప్రతిభావంతుల కోసం శ్రీకాళహస్తిలో 98 బస్సులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆర్టీసీ పరిధిలో పీహెచ్సీ పాస్ వినియోగదారులు 359 మంది ఉండగా, పట్టణ పరిధిలో మొత్తం 1972 మంది ప్రత్యేక ప్రతిభావంతులు ఉన్నారని పేర్కొన్నారు. మహిళాశక్తి బస్సుల్లో ఉచిత ప్రయాణం, డీలక్స్ మరియు లగ్జరీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, ఆర్టీసీ సిబ్బంది, కూటమి నాయకులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో శ్రీరామనవమి వేడుకలు: సీతారాముల కళ్యాణోత్సవం 27న ఘనంగా నిర్వహణ



శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్):శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని అనుబంధ దేవాలయమైన శ్రీ పట్టాభి రామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి .నెహ్రూ వీధిలో గల దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 27వ తేదీ (శుక్రవారం) ఉదయం 10.00 గంటల నుండి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు శు భముహూర్తం నిర్ణయించబడినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, పురప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి జిల్లా అభివృద్ధిపై సీఎం సమీక్ష: శ్రీకాళహస్తి పెండింగ్ పనులపై చర్చ



శ్రీకాళహస్తి,మార్చి 18 (మనం న్యూస్):నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన తిరుపతి జిల్లా సమీక్షా సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు మరియు ఇతర ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి గారితో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం తిరుపతి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు.

## "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్









పూతలపట్టు ఐరాల18 మార్చి మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కోసం ప్రవేశపెట్టిన దివ్యాంగ శక్తి పథకాన్ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ బుధవారం ఐరాల నందు ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్పి ఎండి చట్టం 2016 ప్రకారం దివ్యాంగశక్తి రాష్ట్ర మొత్తం మీద పల్లె వెలుగు అల్ట్రాసిటీ సిటీ మెట్రో ఎక్స్ప్రెస్ సిటీ ఆర్డినరీ తో ప్రయాణించవచ్చు అన్నారు 40 శాతం పైగా అంగవైకల్యం ఉన్నవారు అర్హులన్నారు వారితో పాటు సహాయంగా వెళ్లే వ్యక్తికి 50% రాయితీ వర్తిస్తుందని ఆయన తెలియజేశారు అవకాశాన్ని దివ్యంగా సోదరులు సోదరీమణులు సద్వినియోగం చేసుకోవలసిందిగా అవసరం ఉందని ఆయన కొనియాడారుఐరాల మండలం, 35-ఎర్లంపల్లె గ్రామ పంచాయతీ, దివిటివారిపల్లి నందు అన్నదాత సుఖీభవ 3వ విడత డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం రైతులకు చేపడుతున్న పథకాలపై వారికి వివరించారుఅనంతరంమోడల్ ప్రైమరీ స్కూల్, ఐరాల నందు మధ్యాహ్న భోజనం పథకం పై సమీక్ష నిర్వహించారు ఐరాల నందు పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు 50 శాతం రాయితీతో "పశుధాణా" పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పదవ తరగతిపరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన పూతలపట్టుసిఐ గోపి:!



పూతలపట్టు మార్చి 18 మనం న్యూస్:పూతలపట్టు మండలంలోని గత మూడు రోజులుగా జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను బుధవారం పూతలపట్టు సీఐ తనిఖీ నిర్వహించారు భాగంగా బుధవారం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్ర చెరువుపల్లి పాఠశాల బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సిబ్బంది తోపాటు తనకి నిర్వహించారు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ప్రశ్నా పత్రాలను పోలీస్ స్టేషన్ నందు బందోబస్తు నడుమ ఉంచామని ఆయన తెలియజేశారు ఉదయం మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలు జరుగు కేంద్రాలకు బందోబస్తు నడుమ తీసుకెళుతున్నట్లు తెలిపారు మధ్యాహ్నం పరీక్ష ముగించగానే బందోబస్తు మధ్య ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్కు చేర్చి భద్రపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు అర్హా కేంద్రాల లొ ఎలాంటి తప్పులు దొరలకుండా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆయన ఇన్విజిరేటర్ కు సూచించారు

## ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న బొజ్జల దంపతులు



శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాతను బుధవారం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని దేవిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి చల్లని కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## రసవత్తరంగా మారిన శ్రీకాళహస్తి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

శ్రీకాళహస్తి, మార్చి18,మనం న్యూస్:తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి



నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రెసిడెంట్ గా నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ అడ్వకేట్ శ్రీ ఆరంభాకం ముని ప్రసాద్ ఢీూ ఢీ. పోటీ చేయగా అధ్యక్ష స్థానానికి ముగ్గురు పోటీ చేస్తున్నారు. సెక్రటరీ స్థానానికి ముత్యాల తులసీరామ్, కే వెంకట రమణయ్య పోటీ చేయగా వైస్ ప్రెసిడెంట్, సభ్యులుగా ముగ్గురు, లేడీ రిప్రజెంటేటివ్ ఇతర పదవులు ఏకగ్రీవమైనట్లు తెలుస్తున్నది. ఈనెల 19వ తేదీన నామినేషన్ ఉందని, ఎన్నికలు మార్చి 27వ తేదీన జరుగుతాయని ఎన్నికల అధికారులు అరుణ్ కుమార్, బాలాజీలు,తెలియజేశారు.

## ఉగాది సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానంలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం ఏర్పాటు



శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్):శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 4.00 గంటలకు ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి శ్రీ కరణం లక్ష్మీ సత్యనారాయణ శర్మ వారిచే పంచాంగ శ్రవణం నిర్వహించబడుతుంది.అలాగే సాయంత్రం 6.00 గంటలకు శ్రీ మేడసాని మోహన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తెలియచేశారు

## తెలుగు ప్రజలకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు: మిద్దెల హరి



శ్రీకాళహస్తి, మార్చి19,మనం న్యూస్ :ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలకు మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరి పరాభవ నామ ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ నూతన తెలుగు సంవత్సరం లో తెలుగు ప్రజల కుటుంబాల్లో ఆర్థిక, ఆరోగ్య, సంతోషాలను నిలపాలని కోరుకుంటున్నట్లు గవర్నర్ తెలిపారు. 60 ఏళ్ల కాలచక్రంలో పరాభవ 40వ సంవత్సరమని, పరాభవ అంటే మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేదన్నారు.

## దివ్యాంగ శక్తి వికలాంగుల ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే



( చి త్ ూ రు ) ,మార్చ్18,మనం న్యూస్):- చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు మండల కేంద్రంలో దివ్యాంగ శక్తి వికలాంగుల ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యా ముల అంటేసమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్నవాలు అని తెలిపారు.బస్సులో వికలాంగులతో పాటు బస్సులో ప్రయాణించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు వికలాంగులు ప్రతిరోజు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు వికలాంగులు ఎక్కడ బస్ ఆపిన వారు బస్సులో కూర్చున్నంతవరకు బస్సు ఆపి ఉంచఆర్టీసీ పీవో షాజహాన్ తో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారుఎస్ఆర్ పురం మండలం విజయ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్.



## కౌమార దశ బాలికలు జాగ్రత్తగా ఉండాలి

- బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

శ్రీకాళహస్తి, మార్చి 18 (మనం న్యూస్): ఐసిడిఎస్ శ్రీకాళహస్తి ప్రాజెక్టు పరిధిలో సీడీపీవో శాంతి దుర్గ ఆధ్వర్యంలో బీవీపురం గ్రామంలో కౌమార దశ బాలికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటిని నివారించే మార్గాలపై వివరించారు. ఈ వయస్సులో గర్భం దాల్చడం వల్ల తక్కువ బరువుతో పిల్లలు పుట్టే అవకాశం ఉ ఒడటంతో పాటు వారి శారీరక, మానసిక వికాసం తగ్గిపోతుందని తెలిపారు. బాల్య వివాహాలే దీనికి ప్రధాన కారణమని పేర్కొంటూ వాటిని అరికట్టాల్సిన అవసరం ఉ ఒదన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆర్థిక, మానసిక అభివృద్ధి దెబ్బతినడంతో పాటు వారి హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. బాల్య వివాహాలను నిరోధించడం ద్వారా కౌమార దశ గర్భధారణను తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీపురం, గొల్లపల్లి, రామానుజపల్లి, కుంటిపూడి ప్రాంతాల అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఆశా, ఏఎన్ఎం సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు

- కృత్రిమ గ్యాస్ కొరతను సృష్టిస్తే ఏజెన్సీని బ్లాక్ చేస్తాం
- గ్యాస్ గోడౌను పరిశీలించిన తహశీల్దార్ యు మధుసూదన్ రావు.



రామచంద్రాపురం: వంట గ్యాస్ సిలిండర్లను బ్లాక్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ యు మధుసూదన్ రావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని కుప్పం బాదూరు లోని రెనితల వంట గ్యాస్ ఏజెన్సీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ కొరతలేదని ప్రతి ఒక్క వినియోగదారుడికి గ్యాస్ సిలిండర్ అందుతుందని ఆందోళన చందనవసరం లేదన్నారు. వంట గ్యాస్ కు కృత్రిమ కొరత సృష్టిస్తే ఏజెన్సీ పై చర్యలు ఉంటాయని, ఏజెన్సీని సీజ్ చేస్తామన్నారు. . మండలంలో గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకున్న మూడు రోజుల తర్వాత గ్యాస్ ఏజెన్సీ ద్వారా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలో ప్రకారం ఎవరి పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఉందో వారు పేరు పైన ఓటిపి ఆధారత విధానంలో గ్యాస్ సిలిండర్లు అందజేయబడతాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్ను వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అందజేయాలని, ఎక్కువ రేటుకు అమ్మిన సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. గ్యాస్ వినియోగదారులు వంటగ్యాసుపై సమస్యలు ఉంటే తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు అందజేయాలన్నారు. అనంతరం ఎంతమంది వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసుకున్నారు....? ఎంతమందికి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేశారు...? గోడౌన్లు ఎంత స్టాక్ ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకుని గోడౌను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజశేఖర్, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలందరూ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి: సీసీ సుధాకర్

- తప్పుడు మెసేజీలను నమ్మకండి: దేవేంద్ర




రామచంద్రాపురం: గ్రామీణ ప్రాంతాలలోని మహిళలందరూ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుధాకర్ కోరారు. బుధవారం గంగిరెడ్డిపల్లి లో ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆద్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి రామాపురం వారి సహకారంతో ఖాతాదారుల ఆర్థిక అక్షరాస్యత మరియు చైతన్య కార్యక్రమంను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రగతి ట్రస్ట్ ప్రతినిధి దేవేంద్ర మాట్లాడుతూ బ్యాంకుల పేరుతో వచ్చే తప్పుడు మెసేజీలను నమ్మి, ఫైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డోదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను గురించి తెలియజేసి, బ్రోచర్ను ఆవిష్కరించారు. సంఘమిత్ర విజయభారతి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న పథకాలు గురించి వివరించారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వలు అందిస్తున్నటువంటి వ్యక్తిగత ఇన్సూరెన్స్ పాలసీలు, వడ్డీ లేని రుణాలు, వ్యాపార మరియు వ్యవసాయ రుణాల గురించి వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ,ప్రజా ప్రగతి ట్రస్ట్ సభ్యులు , చెంచురామిరెడ్డి, చంద్రిక,,స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఉగాది ఆస్థాన పంచాంగ శ్రవణం సందర్భంగాఆలయం ముస్తాబు



పూతలపట్టు కానిపాకం మార్చి 18 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి ఆలయం నందు ఉగాదిని పురస్కరించుకుని కాణిపాక దేవాలయం ముస్తాబైనట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ బుధవారం తెలియజేశారు పంచాంగం శ్రవణం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ చైర్మన్ మణి నాయుడు తెలిపారుస్వామివారి ఆలయం నందు ఉగాది ఆస్థానం పంచాంగ శ్రావణం సందర్భంగా సర్వం సిద్ధం, ఏర్పాట్లు పూర్తి విద్యుత్ దీపాలంకరణ, ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరణలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

# తరతరాలుగా వ్యవసాయంతో జీవనం

- భూమికబ్జాదారులపై చర్యలు తీసుకోండి
- బాధితులు జంపాల మల్లయ్య సుధాకర్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చి 18 మనం న్యూస్ : తరతరాలుగా తమ ఆధీనంలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు జీవనాధారమైన భూమిని దౌర్జన్యంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని జంపాల మల్లయ్య, జంపాల సుధాకర్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1946 నుంచి పుదుపట్ల పంచాయతీలో సర్వే నంబర్ 243/3 లో రెండు ఎకరాల 48 సెంట్లు తమ ఆధీనంలో ఉందని తెలిపారు. ఈ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం కొనసాగించేవారుమని వాపోయారు. అయితే భూమి విలువ పెరగడంతో పేదలమైన తమభూమి కోట్ల రూపాయల విలువ ఉండడంతో పుదిపట్ల పంచాయతీకి చెందిన రామచంద్ర నాయుడు కుమారులు చంద్రశేఖర్, మేఘనాదం తమ భూమిని ఆక్రమించేందుకు కుట్ర పన్నారని తెలిపారు. ప్రతిసారి వాళ్లు దౌర్జన్యంగా ఆక్రమణ చేస్తున్నప్పుడు తాము అడ్డుకుంటే తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో తమ భూమిని చదును చేసి చెట్లు నిర్మాణం చేపట్టారని అప్పుడు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెనక దగ్గరన్నారు. రాజకీయ అండ. ఆర్థిక బలంతో మళ్లీ గత రెండు వారాలుగా పేదలమైన తమ భూమిలో నిర్మాణాలు చేపట్టేందుకు కబ్జాదారులు ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు. తమ భూమి కబ్జాపై అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ కబ్జా ప్రయత్నం పై తగు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జంపాల కుటుంబ సభ్యులు నాగయ్య, నల్లక్కా, నాగమ్మ పాల్గొన్నారు.

# శాంతిపురం లో దివ్యాంగ శక్తి పండుగ కార్యక్రమం



శాంతిపురం మండలం మార్చి 18 మనం న్యూస్:ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని కేంద్రాలలో దివ్యాంగ శక్తి పథకాన్ని నాయకులు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచుతూ,వారికి ఆర్థిక భారాన్ని తగ్గించే ఇలాంటి పథకాలు అభినందనీయం కొనియాడారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గంలో కుప్పం నుండి శాంతిపురం వరకు బస్సు ప్రయాణం చేసి శాంతిపురం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి నారా చంద్రబాబు నాయుడుకు దివ్యాంగులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు. శాంతిపురం మండల కేంద్రానికి విచ్చేసిన దివ్యాంగులకు భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్ , రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ,నాయకులు డాక్టర్ వెంకటేష్, సత్యేంద్ర శేఖర్, భాగ్యలక్ష్మి త్రిలోక్, మండల ముఖ్య నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ఘనత చంద్రన్న ప్రభుత్వానిదే..

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రారంభోత్సవంలో పాల్గొననున్న ఎమ్మెల్యే
- నాగలాపురం లో ప్రత్యేక అవసరాల వ్యక్తులకు అన్నదానం



సత్యవేడు,మార్చి18,మనం న్యూస్ :ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యవేడు లో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేయడంతో పాటు వారిని దగ్గరుండి సత్యవేడు – తిరుపతి బస్సులో ఎక్కించి జెండా ఊపి ప్రారంభించిన పిమ్మట వారితో కలిసి ఎమ్మెల్యే ప్రయాణించారు. మార్గ మధ్యంలో నాగలాపురం లో బస్సు ఆపి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గరుండి విద్యాంగులకు భోజనం వడ్డించారు. అక్కడ నుండి విద్యాంగుల ఉచిత బస్సును తిరుపతి కి సాగనంపారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై దివ్యాంగులు ఆర్టీసీ బస్సుల్లో తమ పాస్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. చెల్లయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ నాగలాపురం కు చెందిన చెల్లయ్య మరణించిన నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం మధ్యాహ్నం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు...ట్రబుల్ ఇంజిన్ సర్కార్

- కాగ్ నివేదికతోనైనా చంద్రబాబు ప్రభుత్వం కళ్లు తెరవాలి
- ఏపీసీసీ మీడియా ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శలు




మదనపల్లె, మార్చి 18,మనం న్యూస్ : కాగ్ అక్షింతలతోనైనా చంద్రబాబు ప్రభుత్వం కళ్లు తెరవాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. బుధవారం స్థానిక ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ ఇచ్చిన నివేదికను ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని,ఆ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావించడం జరిగిందని తులసి రెడ్డి గుర్తుచేశారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండున్నర నెలలు వైకాపా ప్రభుత్వం,తర్వాత తొమ్మిదిన్నర నెలలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని,రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం లేదని,రాష్ట్ర భవిష్యత్తు అంధకారమని,భవిష్యత్తు గడ్డు కాలమని నివేదికలో స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. 2024 -25 బడ్జెట్లో 68,743 కోట్ల రూపాయలు అప్పు ఉంటుందని అంచనా వేసి చివరికి 81,071 కోట్ల రూపాయలు అప్పుచేయడం జరిగింది. అంటే అప్పులు అంచనా కంటే 16 శాతం పెరిగాయని,ఇవి ప్రత్యక్ష అప్పులు మాత్రమే. పరోక్ష అప్పులు దీనికి అదనం. 2024 - 25 లో 32,717 కోట్ల రూపాయలు మూలధనం వ్యయం చేయాలని బడ్జెట్లో అంచనా వేసి చివరికి 16,141 కోట్ల రూపాయలు మాత్రమే మూలధన వ్యయం చేయడం జరిగింది. అంటే అంచనా కంటే 50 శాతం తగ్గింది. 2023 - 24 కంటే 2024 -25 లో మూలధన వ్యయం 12 శాతం తగ్గిందన్నారు. సంపద సృష్టి అంటే ఇదేనా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 365 రోజులకు గాను 357 రోజులు రాష్ట్రప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు వద్ద దేహీ అని చిప్ప పట్టుకుని చేబదుళ్ళ ద్వారా అప్పు తీసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. అదేవిధంగా భారతదేశ సార్వభౌమత్వం కోసమే మహాత్మా గాంధీ,తదితర స్వాతంత్ర సమరయోధులు బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చారని,మన రాజ్యాంగం పీఠికలోనే భారతదేశం సర్వసత్తాక సార్వభౌమత్వ దేశమని పేర్కొనడం జరిగిందన్నారు. కానీ దురదృష్టవశాత్తు నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం భారతదేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు తాకట్టు పెట్టడం దురదృష్టకరమన్నారు. భారతదేశం ఎవరి దగ్గర పెట్రోలు,డీజీలు, గ్యాస్ తదితర వస్తువులు కొనాలి,ఎవరి వద్ద కొనొద్దు అని భారతదేశాన్ని అమెరికా అధ్యక్షుడు ఆదేశించడం,నిర్దేశించడం శోచనీయమన్నారు. అదేవిధంగా 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారము స్థానిక ప్రభుత్వాలకు వాటి కాలపరిమిత ముగిసేలోపు ఎన్నికలను నిర్వహించాలని,అలా నిర్వహించకపోవడం అప్రజాస్వామికం,చట్టవిరుద్ధం,రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని తులసి రెడ్డి అన్నారు. సకాలంలో ఎన్నికలను నిర్వహించకపోతే స్థానిక ప్రభుత్వాలకు కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు నిలిచిపోతాయని,కాబట్టి మున్సిపల్ కార్పొరేషన్ లకు మునిసిపాలిటీలకు నగర పంచాయతీలకు గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని అదేవిధంగా జిల్లా పరిషత్తులకు మండల పరిషత్లకు వాటి కాలపరిమితి 2026 సెప్టెంబర్ 24న ముగిశాలోపు ఎన్నికల నిర్వహించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల తరహాలో పారిశుధ్యం,త్రాగునీరు,వీధి దీపాలు తదితర మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పదివేలకు పైగా జనాభా వుండి,ఏడాదికి కోటి రూపాయలుపైగా ఆదాయం ఉన్న 359 గ్రామపంచాయతీలను రూర్బన్ గ్రామపంచాయతీలుగా ప్రకటించడం జరిగింది. ఈ 359 పంచాయతీలలో కూడా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి,మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ కన్వీనర్ రెడ్డి సాహెబ్,మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా,ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అప్సర్ షరీఫ్,మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,మదనపల్లి పట్టణ మాజీ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి హత్య కేసును చేధించిన పోలీసులు నిందితుల అరెస్టు



శాంతిపురం మండలం మార్చి 18 మనం న్యూస్:శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన యువకుడి హత్య కేసును రాళ్ళబూదుగూరు పోలీసులు వేగంగా ఛేదించారు. ముల్లూరు కృష్ణాపురం గ్రామానికి చెందిన నవాజ్ అనుమానాస్పద మృతికి సంబంధించి నమోదు చేసి నిందితులైన ఖాదర్ బాషా మరియు షాహిన్ తాజ్ లను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కుప్పం డి.ఎస్.పి బి పార్థసారధి పర్యవేక్షణలో కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో, రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, శాంతీపురం మండలం ముల్లూరు కృష్ణాపురం క్రాస్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా, మృతుడు నవాజ్ నిందితుల కుమార్తెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడనే కారణంతో కోపానికి గురైన నిందితులు, ముందస్తు ప్రణాళికతో ఇటుక రాయితో దాడి చేసి హత్య చేసినట్లు తెలినారు. సంఘటన అనంతరం నిందితులు పరారీలోకి వెళ్లినప్పటికీ, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి వారిని పట్టుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.